ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
08నవంబర్2025
సంపుటి 80
సంచిక 3
పేజీలు 8
వెల రూ.5.00


## నేటి పంచాంగం

విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయణం
తేదీ - 08 నవంబర్ 2025
రోజు - శనివారం
మాసం - కార్తీకం
పక్షం - కృష్ణ
అమృత కా. - 11:17 AM TO 12:51 PM
అభిజిత్ ము. - 11:37 AM TO 12:23 PM
దుర్ముహూర్తం - 06:18 AM TO 07:03 AM & 07:03 AM TO 07:49 AM
రాహు కా. - 09:09 AM TO 10:34 AM
యమ గం. - 01:25 PM TO 02:51 PM
వర్జ్యం - 05:45 AM, NOV 09 TO 07:13 AM, NOV 09

శక సంవత్సరం - 1947 విశ్వావసు
విక్రమ సంవత్సరం - 2082 కాలాయుక్త
తిథి - తదియ 07:32 AM & చవితి 04:25 AM, NOV 09 వరకు
నక్షత్రం - మృగశిర 10:02 PM వరకు
గులిక - 06:18 AM TO 07:43 AM
ఋతువు - హేమంత


Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com




# ఐక్యతాస్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం

### విజ్ఞాన్ విజన్ పాఠశాల అకాడమిక్ డీన్ అజహరుద్దీన్



**పాలేరు ఆర్సీ,7 నవంబర్ (తరంగాలు) :** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయులలో ఐక్యత, పోరాట స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం అని విజ్ఞాన్ విజన్ పాఠశాల అకాడమిక్ డీన్ మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. శుక్రవారం వందేమాతరం గీతం రచించి నూటయాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా అజహరుద్దీన్ మాట్లాడుతూ..జాతీయగీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న ఈ అద్భుతమైన గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతానికి సంబంధించిన ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయగీతం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. 1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినం సందర్భంగా ఈ గీతాన్ని రచించినట్లు చరిత్ర చెబుతుందన్నారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గీతం వెలుగు చూసిందని, ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది



దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా సమాన గౌరవం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతం
# దేశ ఐక్యతకు ప్రతీక




### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ

**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 7,తరంగాలు :** బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం స్వాతంత్ర ఉద్యమంలో దేశాన్ని ఏకం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు.జాతీయ గీతం వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఐక్యత, బాధ్యత, దేశభక్తి పెంపొందించడానికి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ గీతం ఆలపించి అనంతరం కాళోజి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు దేశభక్తిని చాటుతూ ర్యాలీని నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ యావత్ భారతాన్ని ఏకం చేసి



స్వతంత్ర కాంక్షను రగిలించిన గీతంవందేమాతరం అని, భిన్న మతాలు,భాషలు, ప్రాంతాల మధ్య ఐక్యతను చాటిన ఈ గీతం భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.ఈ ర్యాలీలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు బలరాం , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణ రెడ్డి , జనగాం జిల్లా అధ్యక్షులు సౌడా రమేష్, మాజీ శాసనసభ్యులు రాజేశ్వర్ రావు, కార్పొరేటర్లు చాడ స్వాతి,వాసంతి గారు, రావుల కిషన్, బీజేపీ నాయకులు బన్న ప్రభాకర్ , సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి




**దామెర నవంబర్ 07 తరంగాలు:** ఊరుగొండలోని ఆర్.కే.కన్వెన్షన్ లో జరుగుతున్న పులుకుర్తి గ్రామ వాస్తవ్యులు పెంచాల శాంత - రవి పటేల్లి దంపతుల కుమార్తె రమ్య పటేల్ - కృష్ణకాంత్ పటేల్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు చల్లా కానుకను అందచేసి ఆశీర్వదించారు. ముస్త్యాలపల్లి గ్రామంలో జరుగుతున్న బండారి సునీత - కీ.శే.వెంకటేశ్వర్లు దంపతుల కుమార్తె అఖిల - నగేష్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన




వధూవరులను ఆశీర్వదించి చల్లా కానుకను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
## డాక్టర్ వన్నాల వెంకటరమణ



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 7,తరంగాలు :** నూతన వధూవరులను డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆశీర్వదించారు. మన తెలంగాణ పత్రిక సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు కుమారుడు డా. రాజ్ కుమార్ -డా. లక్ష్మి మౌనిక వివాహం ములుగు రోడ్ లోని వజ్ర గార్డెన్స్ జరిగింది. ఈ వివాహ వేడుకకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వందల వెంకటరమణ ముఖ్య అధితి గా హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య శాఖ మాజీ డైరెక్టర్ సాంబ శివ రావు , కాశీబుగ్గ మండల అధ్యక్షుడు అపూర్వ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లల చదువులకు
# భరోసా కల్పించిన

### పి.జే.ఆర్ గ్రూప్ అధినేత పండుగ జగదీశ్వర్ రెడ్డి




**కల్వకుర్తి. నవంబర్ 7. తరంగాలు ప్రతినిధి:** అచ్చంపేట పట్టణానికి సంబంధించిన లింగం అనే వ్యక్తి అనారోగ్యంగా మృతిచెందడం జరిగింది, లింగయ్య చనిపోవడంతో తన ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారు.ఆర్థిక భారంతో ఇబ్బంది పడుతూ చదివించలేని స్థితిలో తల్లి కుటుంబ సభ్యులు ఉన్నారని తెలుసి ఈ విషయం తెలుసుకున్న పి.జే.ఆర్. గ్రూప్ అధినేత జగదీశ్వర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి పిల్లలు చదువుతున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ అచ్చంపేట పాఠశాలలో చదువు కుంటున్న మాధవ్.ఆదిత్య. ల నాన్న లింగం గత మూడు నెలల కింద చనిపోయారు. అట్టి పిల్లల చదువు కోసం తనవంతు సాయంగా గోదల్ పి జే ఆర్ గ్రూప్ అధినేత పండుగ జగదీశ్ రెడ్డి 20,000మరియు శిశుమందిర్ పాఠశాల అభివృద్ధి కోసం 80,000 మొత్తం ఒక లక్ష రూపాయలువిరాళంగాఅందచేశారు,అలాగే వీరి ఉన్నత చదువుల కోసం మరియు పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం ఒక లక్ష రూపాయలు విరాళంగా ఇస్తాననిప్రకటించారు.చిన్నారులు మరియు వీరి తల్లి మేఘన ఆనందం వ్యక్తం చేశారు.పిల్లలను పి.జే.ఆర్. అధినేత జగదీశ్వర్ దత్తత తీసుకోవటంపై అచ్చంపేట ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వందే మాతరానికి నూట యాభై ఏళ్లు
## ఒక సామాజిక పౌరుడిగా నా సందేశం

మన స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తి
1875లో బంకించంద్ర ఛటర్జీ రాశారు.
దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించారు
నేల,నీరు,గాలి,సంస్కృతికి గౌరవం



**పరకాల ఆర్ సి నవంబర్ 07 తరంగాలు:** ఈరోజు మన దేశానికి ఎంతో గౌరవదాయకమైన రోజు. మన స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తి ఇచ్చిన, మన హృదయాల్లో దేశభక్తిని వెలిగించిన వందే మాతరం గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. ఈ గేయాన్ని 1875లో బంకించంద్ర ఛటర్జీ రాశారు. ఆ రోజుల్లో ఈ పాటను పాడటం అంటే బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలబడటం. మన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వీరులు ఈ గేయాన్ని గట్టిగా పాడుతూ, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించారు. అందుకే ఈ రెండు పదాలు వందే మాతరం మనకెప్పుడూ గర్వకారణం. ప్రభుత్వం ఈ శతాబ్ది వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తోంది. గురువారం రోజున ఉదయం 9:50కు మనమందరం ఒకేసారి వందేమాతరాన్ని పాడి, మన దేశానికి గౌరవం తెలియజేస్తున్నాం. మన రాష్ట్రంలో కూడా ప్రతీ కార్యాలయం, ప్రతీ పాఠశాల, ప్రతీ గ్రామంలో ఈ కార్యక్రమం జరుగుతోంది. మన గ్రామం నుండి మనమూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నాము అనేది చాలా ఆనందకరం. మన భారత దేశం మన తల్లి. ఆమె మనకు అన్నీ ఇచ్చింది నేల, నీరు, గాలి, సంస్కృతి, గౌరవం. అలాంటి తల్లికి వందనము చేసే పుణ్యక్షణం ఇది. వందే మాతరం అంటే "ఓ తల్లీ

## నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని

# వెంటనే కొనుగోలు చేయాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



**నల్గొండ ఆర్సీ,నవంబరు 7,తరంగాలు:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు.శుక్రవారం అయన తిప్పర్తి మండలం కేశరాజు పల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. 17శాతం తేమతో, తాలు,తరుగు లాంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయవద్దని, వర్షం వచ్చినట్లయితే ధాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉంటుందని ,అందువల్ల ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఆయన ఇదే మండలం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లు ను తనిఖీ చేసి మిల్లులో ఖరీఫ్ ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఎలాంటి జాప్యం లేకుండా మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని, ఇందుకుగాను అవసరమైన హమాలీలు, స్థలాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, తరుగు, తాలు పేరిట, తూకం పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం లో కోత విధించవద్దని చెప్పారు.అనంతరం అదనపు కలెక్టర్ ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తదితరులు ఉన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### డాక్టర్ అనిత రెడ్డి



**హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 7,తరంగాలు** : మహిళలు స్వయం ఉపాధి శిక్షణలో నైపుణ్యం సాధించి ఉపాధి అవకాశాలకు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలనిఅనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.హన్మకొండ నివాసి పేద మహిళల విజయ కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళ కుట్టు మిషన్ అందిస్తే కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు ఉపాధి మార్గంగా ఎంచుకుంటానని సహాయం చేయమని డాక్టర్ అనితా రెడ్డి ని సహాయం కోరగా స్పందించిన డాక్టర్ అనితా రెడ్డి కుట్టు మిషన్ ను తన సంస్థ ద్వారా బాలసముద్రంలోని తన ఇంటి వద్ద ఉచితముగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధిలోనే దేశాభివృద్ధి దాగి ఉందని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.మహిళల ఆలోచనలను ఆచరణలో పెట్టి స్థాయికి ఎదగాలని, మహిళల ఎదుగుదలకు కుటుంబం, సమాజం సహకరించాలని అప్పుడే నిజమైన మహిళా సాధికారికత అన్నారు. అనురాగ్ సొసైటీ ద్వారా గత ఇరవై అయిదు సంవత్సరాలుగా ఎంతో మంది మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఎందరికో కుట్టు మిషన్లు ఉచితముగా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో విజయ, మంగ, ఆటో డ్రైవర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో హెూరా హెూరీగా కొనసాగుతున్న జోనల్ స్పోర్ట్స్

### క్రీడా పోటీలను పర్యవేక్షించిన మల్టీ జోనల్ అధికారి అలివేలు



**రాయపర్తి, నవంబర్ 7,తరంగాలు:** రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ రెండవ రోజు క్రీడా పోటీలు హెూరాహెూరిగా కొనసాగుతున్నాయి. ఈ క్రీడా పోటీలలో విద్యార్థి ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రీడా పోటీలను మల్టీ జోనల్ అధికారి అలివేలు తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత పర్యవేక్షించారు.అథ్లెట్స్ లో భాగంగా అండర్ 17 విభాగంలో 1500మీటర్ల రన్నింగ్ లో రాయపర్తి పాఠశాల చెందిన విద్యార్థిమన్విత మొదటి స్థానం, పరకాల పాఠశాల విద్యార్థి సుస్మిత ద్వితీయ స్థానం, ధర్మసాగర్ పాఠశాల చెందిన ధరణి తృతీయ స్థానాన్ని సాధించింది. అండర్ 19 విభాగంలో సిహెచ్ చరిష్మా ప్రథమ స్థానం, మడికొండ,పి కీర్తిజోష్నా ద్వితీయ స్థానం మహబూబాబాద్, తృతీయ స్థానం వర్షిని తేజ రాయపర్తి గెలుపొందారు, 200 మీటర్స్ అండర్ 14 విభాగంలో కీర్తన ఆత్మకూర్ ఫస్ట్ ప్లేస్, జ్ఞానేశ్వరి పర్వతగిరి సెకండ్ ప్లేస్,శ్రీహర్ష హసంపర్తి తృతీయ స్థానం. అండర్ 17 విభాగంలో చందన శ్రీ మడికొండ ఫస్ట్ ప్లేస్, అనిత రాయపర్తి సెకండ్ ప్లేస్, నిక్షిత ధర్మసాగర్ థర్డ్ ప్లేస్, అండర్ 19 విభాగంలో పి అశ్విని మహబూబాబాద్,సుష్మ మడికొండ వర్షిని తేజ రాయపర్తి గెలుపొందారు. 100 మీటర్స్ అండర్ 14 విభాగంలో ఏ మేఘన దుగ్గొండి ఫస్ట్ ప్లేస్, బి జ్ఞానేశ్వరి పర్వతగిరి సెకండ్ ప్లేస్,అండర్ 17 విభాగంలో ఏం చందన శ్రీ ఫస్ట్ ప్లేస్ మడికొండ, జి అంజలి నరసింహులపేట సెకండ్ గెలుపొందారు. అండర్ 19 విభాగంలో పి అశ్విని మహబూబాబాద్ ఫస్ట్ ప్లేస్ హిందూ రాయపర్తి సెకండ్ ప్లేస్ గెలుపొందారు. బాల్ బ్యాడ్మింటన్ అండర్ 17 విభాగంలో విన్నెర్స్ పరకాల, రన్నర్స హసంపర్తి,అండర్ 19 విభాగంలో విన్నర్స్ పరకాల,రన్నర్స్ మహబూబాబాద్ గెలుపొందారు, చెస్ అండర్ 14 రన్నర్ విభాగంలో విన్నర్స్ రాయపర్తి, రన్నర్ష్ హసంపర్తి,అండర్ 17 విభాగంలో విన్నర్స్ తొర్రూర్, రన్నర్ నరసింహులపేట గెలుపొందారు. క్యారం అండర్ 14 విభాగంలో మహబూబాబాద్ మొదటి స్థానం, హసంపర్తి రెండవ స్థానం, అండర్ 17 విభాగంలో పరకాల మొదటి స్థానం, తొర్రూర్ రెండవ స్థానం గెలుపొందారు. వాలీబాల్, హ్యాండ్ బాల్, కోకో, కబడ్డీ, లాంగ్ జంప్, మొదలైన క్రీడలు పిటి పిడిలా, సమక్షంలో హెూరాహెూరీగా కొనసాగుతున్నాయి.



## భారత స్వతంత్ర ఉద్యమానికి ప్రేరణ నిచ్చిన మహత్తర గీతం వందేమాతరం గీతం



### నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ

**నల్లబెల్లి, నవంబర్ 7 తరంగాలు:** వందేమాతరం గీతం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతాన్ని ఘనంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో దేశభక్తి ఉత్సాహం అలముకుంది.తహసీల్దార్ ముప్పు కృష్ణ ప్రధాన అతిథిగా హాజరై, కార్యాలయ సిబ్బందితో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణనిచ్చిన మహత్తర గీతం. ఈ గీతం మన దేశ స్వాతంత్ర్యానికి మార్గదర్శకం. దేశం పట్ల ఉన్న భక్తి, ఐక్యత, త్యాగం వంటి విలువలను ప్రతిబింబించే గీతం ఇది. యువతరం ఈ గీతం యొక్క ఆత్మను తెలుసుకోవాలి,అని పేర్కొన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, అంగన్వాడీ సిబ్బంది, రేషన్ షాప్ డీలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అందరూ ఒకే స్వరంతో వందేమాతరం గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి జ్యోతిని వెలిగించారు.

## పంతులుపల్లి పాఠశాలలో సామూహిక

# వందేమాతర గీతాలాపన



**నల్లబెల్లి,నవంబర్ 7, తరంగాలు:** వందేమాతరం జాతీయ గీతం 150 ఏళ్ల సంబరాలను పురస్కరించుకొని నల్లబెల్లి మండలం నాగరాజుపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ ఎస్ పంతులుపల్లి పాఠశాలలో సోమవారం ఘనంగా సామూహిక వందేమాతర గీతాలాపన నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, సహెూపాధ్యాయులు కూనమల్ల రాజన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, మాజీ సర్పంచులు గోనె శ్రీదేవి, ఆసం చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి డాక్టర్ రాకం విష్ణు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బైరి రమేష్, చిట్యాల ఉపేందర్ రెడ్డి, ఎరుకల జనార్ధన్, శంకర్, మామిండ్ల మోహన్ రెడ్డి, గుండెబోయిన సాంబయ్య, ఊరటి మల్లయ్య, ఊట్కూరి పద్మ, రాధారపు విజయ, అంగన్వాడీ టీచర్లు ఆవునూరి సుజాత, చిట్యాల కవిత, అలాగే విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ, బంకిమ్ చంద్ర చటర్జీ 1870వ దశకంలో రచించిన వందేమాతర గీతం భారత స్వాతంత్రోద్యమంలో దేశ ప్రజల్లో దేశభక్తి, ఐక్యత స్ఫూర్తిని నింపిందని, అన్నారు. నవంబర్ 7, 1875న రచించబడిన ఈ గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి నిడివి కలిగిన వందేమాతర గీతాన్ని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సామూహికంగా ఆలపించారని ఆయన తెలిపారు.

## పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు ఇది మంచి అవకాశం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ ఆర్సీ,నవంబర్ 7,తరంగాలు:** పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతర జాతీయ గీతం సామూహికాలాపన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితోపాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందేమాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.చారిత్రక దినమని , బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపోతుందని అన్నారు. వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు.వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయం తో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ,సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంతీయ భావన లేకుండా, దేశానికి మంచి గుర్తింపు వచ్చేలా వందేమాతర జాతీయ గీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిజిటల్ తరగతులు



జఫర్గడ్ ప్రతినిధి నవంబర్ 7, (తరంగాలు): సాంకేతిక విద్య తో నే సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ,ప్రాథమిక స్థాయి నుండే విద్యాబోధన లో డిజిటల్ తరగతులను నిర్వహించడం వల్ల విద్యార్థులు భవిష్యత్తు లో రాబోయే పోటీని గ్రామ స్థాయి విద్యార్థులు ఎదుర్కోగలరని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాష్ అన్నారు.గువ్వలగుడెం ప్రాథమిక పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్టల మహేందర్ తన స్వంత ఖర్చుతో పాఠశాలకు కంప్యూటర్ ను ఏర్పాటు చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసి మహేందర్ ను అభినందించడం జరిగింది. ఎఫ్ ఎల్ ఎన్ ఏ ఎక్స్ ఎల్ ద్వారా విద్యార్థులకు ఏ ఐ ఆధారిత బోధనను‌అందించాలని,చదవడం,సరైన ఉచ్చారణ మరియు గణిత పరమైన అభ్యాసాలు నైపుణ్యాలు పెంపించుకోవడం కంప్యూటర్ ఆధారంగా జరిపే బోధనతో సాధ్యమవుతుందని దామెర శారోన్ తిమ్మంపేట కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంగ నాగరాజు,జరీనా,గ్రామస్థులు రాజకుమార్,విజయ్,స్వప్న తదితరులు పాల్గొన్నారు



## వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవం




జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 07,(తరంగాలు):వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవం సందర్భంగా జఫర్గడ్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఎస్ఐ రామారావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సమష్టిగా వందేమాతరంగేయాన్ని ఆలపించారు. దేశభక్తి ఉట్టిపడే ఈ సందర్భంలో పోలీసులు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించి, దేశ సేవకు అంకిత భావంతో పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ వివేకవర్ధిని లో ఘనంగా వందేమాతర దినోత్సవం



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్.07, తరంగాలు: దేశభక్తి గీతమైన వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో వందేమాతర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సమూహంగా వందేమాతరాన్ని పూర్తిగా ఆలాపించి దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ...వందేమాతరం భారత జాతి ఉనికి, స్వాభిమానం, స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన గీతం ఇది కేవలం పాట కాదు, ఇది మన జాతి ఆత్మ. బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు రాసిన ఈ గీతం ఆజాదీ ఉద్యమంలో దేశమంతా జ్వాలలా వ్యాపించి స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపింది"అని పేర్కొన్నారు.అదేవిధంగా విద్యార్థులు వందేమాతర గీతంలోని ప్రతి పదం వెనుక ఉన్న దేశప్రేమను అర్థం చేసుకోవాలని,దేశభక్తి విలువలను జీవితంలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు గోపా డివిజన్ అధ్యక్షులు
# సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్. 0 7, తరంగాలు: కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ కి చెందిన వంగాల సునీత-కొమ్మాల్ రెడ్డి దంపతుల కుమారుడు సచిన్ రెడ్డి వివాహము వధువు శ్వేతా రెడ్డి తో న్యూ రాయల్ కన్వెన్షన్ ఎసి డిఐజి బంగ్లా ఎదురుగా పారడైజ్ బిర్యానీ పక్కన సుబేదారి హన్మకొండలో జరుగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కొండ్రేడ్డి మధు,యదళ్ళ కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కంది సుధాకర్ రెడ్డి,బానోత్ శ్రీను, చిలువేరు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మారణాయుధాలతో
# దాడి చేసిన వ్యక్తులు అరెస్ట్





కల్వకుర్తి.,నవంబర్ 7, తరంగాలు ప్రతినిధి: కల్వకుర్తి సంజాపూర్ లో ముగ్గురిపై ఆరుగురు వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేసిన ఘటనలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ నాగార్జున తెలిపారు.ఈ సందర్భంగాసీఐ నాగార్జున మాట్లాడుతూ సంజాపూర్ లో ముగ్గురు వ్యక్తులపై ఆరుగురు వ్యక్తులు పదునైన మారణాయుధాలతో దాడి చేసి హత్యలకు యత్నించిన ఘటనలో వెల్దండ మండలం చెరుకూరు గ్రామానికి చెందిన దొడ్ల శివ, దొడ్ల ప్రశాంత్, వెల్దండ మండలానికి చెందిన గంగపురి రామకృష్ణ,సుభాష్,గుడ్ల నరేష్ అను ఐదుగురుని పట్టుకోని వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందని, పరారీలో ఉన్నా గుండ్లపల్లి వెంకటేష్ అనే వ్యక్తి ని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నిందితుల నుండి రెండు బైకులు, ఐదు సెల్ ఫోన్లు,చంపడానికి ఉపయోగించిన కర్రలు,గొడ్డలి, పారా ను సీజ్ చేయడం జరిగిందని సీఐ నాగార్జున తెలియజేశారు.

# లారీ,టిప్పర్,హెవీ వెహికల్స్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్.07, తరంగాలు: కేసముద్రం సర్కిల్ పరిధిలోని గ్రానైట్ క్వారీ, క్రషర్స్,అగ్రికల్చర్ మార్కెట్,గ్రీన్ ఫీల్డ్ లలో పని చేయుచున్న లారీ డ్రైవర్స్,టిప్పర్ డ్రైవర్స్ ,హెవీ వెహికిల్ డ్రైవర్ లకు రోడ్ భద్రత అవగాహన సధస్సు కేసముద్రం పోలీస్ స్టేషన్ ప్రాంగణం లో నిర్వహించారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఉత్తర్వులు మేరకు మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రం లో జరిగిన ఆక్సిడెంట్ వల్ల చాల మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ఈసందర్భంగా డ్రైవర్స్ కి మన ఏరియాలో ఎలాంటి ఇన్సిడెంట్ జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్త లను కేసముద్రం సీఐ సత్యనారాయణ వివరించారు.ప్రతి డ్రైవర్ రోడ్డు పై వెళు తున్నపుడు సైనికుడు దేశం బోర్డర్ లో ఎంత జాగ్రత్తగా,బాధ్యతతో గస్తి కాస్తాడో అంతే బాధ్యతగా వాహనాలు నడపాలని,డ్రైవర్స్ రూరల్ ఏరియా లో వెహికల్ నడుపుతున్నప్పుడు చిన్న పిల్లలను చూసి వెహికల్ నడపాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ డ్రైవింగ్ చేస్తే వెహికల్ సిజ్ చేసి కోర్టు లో ప్రొడ్యూస్ చేస్తామని హెచ్చరించారు.అందరూ డ్రైవర్స్ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వెహికల్ ఇన్సూరెన్స్ తప్పక కలిగివుండలని తెలిపారు.వెహికల్ కి ఇన్సూరెన్స్ లేకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఆక్సిడెంట్ చేసి ఎవరి మరణానికన్నా కారణం



ఐనటలైతే వారిపై 104 బి ఎం ఎస్ యాక్ట్ ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష గల సెక్షన్స్ యందు కేసు నమోదు చేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు.ప్రతి డ్రైవర్,ఓనర్స్ మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలకు లోబడి ఉండాలని తెలిపినారు.ఈ కార్యక్రమం లో కేసముద్రం ఎస్సై లు క్రాంతి కిరణ్,నరేష్, నెల్లికుదురు ఎస్సై రమేష్,ఇనుగిర్తి ఎస్సై కరుణాకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
శనివారం 08, నవంబర్ 2025




యువ పారిశ్రామికవేత్త

# పడిదల నవీన్ కుమార్










MANY HAPPY RETURNS OF THE DAY
happy birthday
HAPPY BIRTHDAY
happy birthday
NOV
8
నల్లమల ముద్దుబిడ్డ, మన్యం పులి
శ్రీ రేవంత్ అన్నకు
జన్మదిన శుభాకాంక్షలు
బండి సుధాకర్ గౌడ్
TPCC Official Spokesperson